**పత్రికాప్రకటన** **కాకినాడ, జూలై 31, 2018.**

ఆగష్టు నెలలో సోక్‌పిట్స్ డిగ్గింగ్ పనులను ప్రారంభించి పూర్తి చేయాలని జిల్లా కలక్టరు కార్తికేయ మిశ్రా ఎంపిడిఓలు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇలు, పంచాయితీ సెక్రటరీలను ఆదేశించారు.

మంగళవారంనాడు కాకినాడ కలక్టరేట్ నుండి డ్వామా అధికారులు, ఎంపిడిఓలు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సోక్‌పిట్స్ తదితర పనులపై వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలక్టరు మాట్లాడుతూ గ్రామ పంచాయితీల్లో సోక్‌పిట్స్ పనులు శాచురేషన్ మోడ్‌లో జనరేట్ చేయాలన్నారు. డ్వామా పిడి, జిల్లా పరిషత్ సిఇఓ రివైజ్డ్ ఎస్టిమేట్స్ జనరేట్ చేసి ఒక్కొక్క గ్రామానికి ఒక్కొక్కరికి పని అప్పగించాలని ఆదేశించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల పనులు లాగే సోక్‌పిట్స్ పనులను ఆగష్టు 30 నాటికి పూర్తి చేయాలన్నారు. ప్రతీ గ్రామ పంచాయతీలో ఆగష్టు 15 నాటికి ఎస్.డబ్ల్యూ.పి.సి. ఏర్పాటు చేయాలన్నారు. స్థలం తక్కువ వుంటే రెండు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పంచాయతీలో ఎస్‌డబ్ల్యూపిసి ఏర్పాటు చేయాలని కలక్టర్ డిపిఓను ఆదేశించారు. ఎస్.డబ్ల్యూ.పి.సి. షెడ్లు ఏర్పాటుకు గోతులు తవ్వి, పిల్లర్స్ వేయాలని కలక్టరు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలక్టర్ ఎ.మల్లిఖార్జున, ట్రైనీ కలక్టర్ ధ్యానచంద్ర, డ్వామా పిడి జి.రాజకుమారి, డిపిఓ ఎస్.మల్లిబాబు, జడ్‌పి సిఇఓ బి .విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )